# త్వరలో ఫిల్టర్ బెడ్ ప్రారంభించాలి

- సత్తుపల్లిలో క్వార్టర్స్‌లలో నీటి కొరత
- ఇబ్బందులు పడుతున్న ఉద్యోగుల కుటుంబాలు
- టీబీజీకెఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్



**శామ్, ఫిబ్రవరి15(కెరటం ప్రతినిధి)**

సత్తుపల్లిలో క్వార్టర్స్‌లలో నివాసం ఉంటున్న ఉద్యోగుల కుటుంబాలు నీటి కొరతతో ఇబ్బంది పడుతు న్నారు. అలాగే అనారోగ్య బారిన పడుతు న్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని త్వరగా ఫిల్టర్ బెడ్ ప్రారంభించాలని, టిబిజికేస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, సివిల్ ఏజీఎం సూర్య నారాయణ, ఇంజనీర్ భాషతో మాట్లాడడం జరిగింది. వారు మార్చ్ 15వ తేదీ లోపు ఫిల్టర్ బెడ్‌ను ప్రారంభిస్తామని తెలియజేశారు. అలాగే సత్తుపల్లి క్వార్టర్స్ లలో నివాసముంటున్న ఉద్యోగుల క్వార్టర్స్ లలో డ్రైనేజ్, రోడ్లు, షాపింగ్ కాంప్లెక్స్, కమ్యూనిటీ హాల్, ఎస్.టి.పి.పి, లాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని జి.ఎం జక్కం రమేష్‌తో మాట్లాడడం జరిగింది. కిష్టారం ఓపెన్ కాస్ట్ నందు క్యాంటీన్, సైకిల్ షెడ్ త్వరగా ఏర్పాటు చేయాలని, కిష్టారం ఓ.సి.పి, పి.ఓ, కిష్టారం పి ఓ ఎం.వి నరసింహారావు తో మాట్లాడడం జరిగింది. సమంత ప్రాజెక్ట్ నందు ఉద్యోగులు బస్ ఎక్కడం కొరకై ఎండలో నిల్చోవలసి వస్తున్నందున సౌకర్యార్థం ఒక షెడ్డు ఏర్పాటు చేయాలని మేనేజర్ బంగారు శ్రీనివాస్ కోరడమైనది. ఈ కార్యక్రమంలో జి.ఎం కమిటీ మెంబర్ చెన్నకేశవరావు, ఫిట్ కార్యదర్శిలు జే.శ్రీరామ్ మూర్తి, గద్దె మురళి కృష్ణ, బ్రాంచ్ సెక్రటరీ నిమ్మల రాజేశ్వరరావు, చారి ,శంకర్ ,శంకర్ బాబు, రమేష్,, చిరంజీవిలి, కోటి, అశ్వత్ ,అశ్వక్, విక్రమ్, కంచ శ్రీనివాస్, మురళి, వెంకటేశ్వర్లు, అఫ్రోజ్, రఫీ ,నగేష్, నాగేంద్ర, వెంకటేశ్వర్లు, యశ్వంత్ రెడ్డి, కవిరాజు, యాకుబ్ , అశోక్, శ్రీధర్, మోషన్ పాల్గొన్నారు.



# భద్రాచలంలో యాత్ర గ్రాండ్ సక్సెస్

- భారీ జన సేకరణతో పాదయాత్రలో పాల్గొన్న టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ
- డిసిసి అధ్యక్షులు పోదెం వీరయ్య అధ్యక్షతన యాత్ర విజయవంతం చేసిన ఏడవల్లి
- హత్ సే హత్ జోడో యాత్రలో ప్రత్యేక మార్క్





**శామ్, ఫిబ్రవరి15(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో బుధవారం జరిగిన హత్ సే హత్ జోడో అభియాన్ యాత్రలో పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేస్తున్న యాత్రకు డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య పిలుపు మేరకు కొత్తగూడెం నియోజకవర్గం నుండి భారీ జన సేకరణతో యాత్రలో పాల్గొని కార్యకర్తలు, నాయకులు, అభిమానుల నడుమ నడుస్తున్న "టిపిసిసి జనరల్ సెక్రటరీ ఏడవల్లి కృష్ణ. ఈ కార్యక్రమంలో ఏడవల్లి మాట్లాడుతూ రాష్ట్రం, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీతో అభివృద్ధి జరుగు తుంది. రేవంత్ రెడ్డి చేస్తున్న మహెూత్తర యాత్రకు ప్రజలు అభిమానులు తండోప తండాలుగా భారీ జన సందోహంతో పాల్గొనడం, రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పాలనకు ఎదురు చూస్తున్నారు. అనడం ఈ యాత్ర నిదర్శనం, రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యం కాంగ్రెస్ పార్టీ గెలుపును ఎవరు ఆపలేరు. ఈ భద్రాచలంలో జరుగుతున్న యాత్రకు కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు ఒకే ఒక పిలుపు ఇచ్చాను. 1200 నుండి 1500 వందల మంది రావడం చాలా సంతోషం కాంగ్రెస్ పార్టీ మీద అభిమానం నా మాట మీద గౌరవంతో వచ్చిన ప్రతి ఒక్కరికీ నా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ. ఈ కార్యక్రమములో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, చుంచు పల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, జిల్లా మాజీ యస్సీ సెల్ అధ్యక్షులు గిన్నరాపు నాగేందర్, కొత్తగూడెం బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, పాల్వంచ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు చారి ఐఎన్‌టీయూసీ నాయకులు జెలిల్,బొజ్జ వెంకట స్వామి, కాలం నాగభూషణం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వీరయ్య చౌదరి, సుబ్బా రెడ్డి, దాన్ బాద్ సునీల్, మరియు వారి మిత్ర కాంగ్రెస్ బృందం, లక్ష్మీదేవిపల్లి యస్సీ సెల్ మండల అధ్యక్షులు కొప్పుల రమేష్, పాల్వంచ పట్టణ బీసీ సెల్ నాయకులు లోగనీ మురళి, పాల్వంచ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు చాంద్ పాషా,పాల్వంచ పట్టణ యస్సీ సెల్ అధ్యక్షులు పెంకి శ్రీను, కొండ వెంకన్న గౌడ్, బత్తుల వెంకటేశ్వరరావు, కొత్తగూడెం మైనార్టీ నాయకులు అక్బర్, రఘు, రమూర్థి, పాత కొత్తగూడెం రాజు,వీరాస్వామి ,చంద్రగిరి సత్యనారాయణ, రాములు నాయక్,మహిళ నాయకురాలు వాలి, జేరిన, చంద్రకళ, రాజ్యలక్ష్మి, శనగ లక్ష్మణ్, భూక్యా శ్రీనివాస్, మాలోత్ లక్ష్మణ్, జక్కుల శ్రీనివాస్, పక్రొద్దిన్, గద్దిగుట్ట నరేష్, వసంత్, మొద్దు శ్రీను, పవన్, భారీగా నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## జికె ఓసిని సందర్శించిన డైరెక్టర్లు

**శామ్, ఫిబ్రవరి15(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఏరియా పరిధిలోని జి.కె ఓ.సి.ని బుధవారం డైరెక్టర్లుగా భాధ్యతలు చేపట్టిన ఎన్.వి.కె.శ్రీనివాస్ డైరెక్టర్ (ఆపరేషన్స్), జి.వేంకటేశ్వర రెడ్డి, డైరెక్టర్(పి అండ్ పి) పరిశీలించినారు. వీరికి జనరల్ మేనేజర్ జక్కం రమేశ్ స్వాగతం పలికినారు. బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ఎటువంటి అంతరాయం లేకుం డా చూడాలని, అలాగే ఏదైనా ఎక్విప్మెంట్ అవసరం అయితే వెంటనే దిగుమతి చేసుకొని మైంటెనెన్సు, బొగ్గు రవాణా విషయంలో అంతరాయం జరుగకుండా ఎవ్వరి భాధ్యతలు వారు నిర్వహిస్తూ నిర్దేశించిన టార్గెట్‌ను చేరుకునే లక్ష్యంతో పని చేయాలనీ సూచించారు. ఆ తరువాత జి.కె ఓ.సిని సందర్శించి ప్రాజెక్ట్ ఆఫీసర్‌కు సలహాలని సూచనలను ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో జి.కె ఓ.సి. ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ రమేశ్, ఏరియా ఇంజినీర్ రఘురామి రెడ్డి, మైన్ మేనేజర్ ఎస్ఎస్ఆర్ మురలి, సీనియర్ సెక్యూరిటి ఆఫీసర్ రమణ రెడ్డి పాల్గొన్నారు.

## రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం

### టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు



**శామ్, ఫిబ్రవరి15(కెరటం ప్రతినిధి)**

టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి,మొదలుపెట్టిన హాత్ సే హాత్ జోడో పాదయాత్రకు రోజు రోజుకు పెరుగుతున్న ఆదరణ చూస్తుంటే ప్రజల్లో అధికార పార్టీపై ఉన్న వ్యతిరేకత స్పష్టం అవుతుందని టీపీసీసీ సభ్యులు నాగా సీతారా ములు అన్నారు. భద్రాచలంలో జరిగిన హాత్ సే హాత్ జోడో పాద యాత్రలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, శాసనసభా పక్ష నాయకులు భట్టి విక్రమార్క, భద్రాచలం శాసనసభ్యులు, జిల్లా అధ్యక్షులు పొదెం.వీరయ్యతో కలిసి నడిచారు. ఈపాదయాత్రలో తన అనుచరులతో కలిసి పాల్గొన్న సందర్భంగా ప్రజల్లో వస్తున్న స్పందన చూస్తుంటే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో 10 స్థానాలు గెలవడం ఖాయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శులు, రాష్ట్ర ముఖ్య నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోట్ల నాగేశ్వరావు ఆధ్వర్యంలో... హాత్ సే హత్ జోడో పాదయాత్ర విజయవంతం

### పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్

**శామ్, ఫిబ్రవరి15(కెరటం ప్రతినిధి)**

పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి హాత్ సే హాత్ జోడో పాదయాత్ర భద్రాచలం విచ్చేసిన సందర్భంగా టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పాల్వంచ మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ,అనుబంధ సంఘాల నాయకులకు, అభిమానులకు పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు గద్దల రమేష్ బుధవారం మాట్లాడుతూ టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ప్రతి ఒక్కరూ సైనికుల పనిచేయాలని మండల పరిధిలోని గ్రామ అధ్యక్షులు ప్రతి ఒక్కరూ వరంగల్‌లో రాహుల్ గాంధీ ప్రవేశపెట్టిన రైతు డిక్లరేషన్ గురించి ప్రతి గడపగడపకి తిరిగి వివరించాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని అన్నారు.

